


# ప్రజాజ్యోతి

నల్లగొండ-సూర్యాపేట
యాదాద్రి భువనగిరి

మంగళవారం | 18 | జూన్ | 2024 పేజీలు: 8


## ప్రజల సమస్యలను సకాలంలో మీడియా ద్వారా తెలిపిన మీడియా మిత్రులకు ధన్యవాదాలు



2

# త్యాగాలకు ప్రతీక బక్రీద్






### ఈద్గాలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొని రాష్ట్ర ప్రజలకు, నల్గొండ జిల్లా ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు

### రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

నల్లగొండ జూన్ 17(ప్రజాజ్యోతి): త్యాగాలకు ప్రతీక బక్రీద్ పండుగ అని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా సోమవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని మునుగోడు రోడ్డులో ఉన్న ఈద్గాలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొని రాష్ట్ర ప్రజలకు, నల్గొండ జిల్లా ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. బక్రీద్ పండుగ అంటేనే త్యాగాలకు ప్రతీక అని అన్నారు. నల్గొండ పట్టణంలో గత 30 సంవత్సరాలుగా హిందూ, ముస్లిం అనే తేడా లేకుండా అందరూ అన్నదమ్ములలాగా కలిసి మెలిసి ఉంటున్నారని అన్నారు. తాము పేద ముస్లింలకు ఇండ్లు కట్టిస్తామని, ముస్లిం జనాభా పెరుగుతున్న దృష్ట్యా ఈద్గాను అభివృద్ధి చేస్తామన్నారు. ముస్లింలకు విద్యారంగంలో, ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పిస్తామని, ఔట్సోర్సింగ్ ఉద్యోగాలలో చదువుకున్న ముస్లిం యువతీ, యువకులకు అవకాశాలు



కల్పిస్తామన్నారు. రాష్ట్రంలో అందరూ బాగుండాలని అల్లాను ప్రార్థిస్తున్నాని తెలిపారు. అనంతరం మంత్రి నల్గొండ పట్టణంలోని 22 వ వార్డు కౌన్సిలర్ మసద్ నివాసానికి వెళ్లి బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈకార్యక్రమం లో మంత్రి వెంట ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఉన్నారు. మంత్రి తోపాటు, జిల్లా ఎస్పీ చందనా దీప్తి, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, ఏఎస్పి రాములు నాయక్, నల్గొండ ఆర్డీవో రవి, నల్గొండ ఎమ్మార్వో శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ లు ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. నల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బొడ్డుపల్లి లక్ష్మీ శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్లు ఉన్నారు.




## ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం కృషి

### ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న

నల్గొండ జూన్ 17,(ప్రజా జ్యోతి) : ఎమ్మెల్సీగా గెలుపు కోసం కృషి చేసిన పిఆర్టియు తెలంగాణ ఉపాధ్యాయ సంఘానికి అండగా ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఉపాధ్యాయులకు హామీ ఇచ్చారు. సోమవారం పట్టణంలోని రత్న ఫంక్షన్ హాల్లో పి ఆర్ టి యు -తెలంగాణ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో పట్టభద్రుల ఎమ్మెల్సీగా విజయం సాధించిన తీన్మార్ మల్లన్నకు పి ఆర్ టి యు తెలంగాణ అధ్యక్షులు గార్లపాటి ఉమాకర్ రెడ్డి అధ్యక్షతన ఆత్మీయ సన్మాన అభినందన సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంఘ వవస్థాపక అద్యక్షులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి ..మిగతా 2లో





## ప్రజల సమస్యలను సకాలంలో మీడియా ద్వారా తెలిపిన మీడియా మిత్రులకు ధన్యవాదాలు

**మాజీ కలెక్టర్ ఎస్.వెంకట్రావు**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 17 (ప్రజాజ్యోతి):సూర్యాపేట జిల్లాలో పనిచేసిన అంతకాలం ప్రింట్ మీడియా,ఎలక్ట్రానిక్,సోషల్ మీడియా వారు జిల్లాలో ఎక్కడ సమస్యలు తలెత్తిన వెంటనే కలెక్టర్ దృష్టికి వచ్చేలా చేసి అధికారులచే సమస్యను వెంటనే పరిష్కరించేలా తోడ్పడినందుకు అలాగే జరిగిన గత ఎన్నికల్లో తమ పూర్తి మద్దతు నుంచి ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేలా సహకరించినందుకు మీడియా మిత్రులందరికీ ధన్యవాదాలు తెలిపారు.ప్రస్తుత కలెక్టర్ కూడా అదే మద్దతు కోపరేషన్ అందించాలని మాజీ కలెక్టర్ వెంకట్రావు మీడియా మిత్రులకు కోరారు.ఆదివారం నాడు కలెక్టర్ విధుల నుండి రిలీవై,నూతన కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్ ఐఏఎస్ కు చార్జ్ అప్పగించడం జరిగిందని మాజీ కలెక్టర్ తెలిపారు.

## ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం కృషి

మొదటి పేజీ తరువాయి...

హాజరై మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న వ్యక్తిత్వాన్ని ప్రజల పట్ల ఆయనకున్న నిబద్ధతను, అతని ప్రశ్నించే తత్వాన్ని కొన్ని ఆడి ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ నా గెలుపుకు ఎల్లవేళలా సహకరించి, మద్దతు తెలిపి ప్రచారం చేసినందుకు పి ఆర్ టి యు తెలంగాణ సంఘానికి ఎల్లప్పుడూ తమ మద్దతు ఉంటుందని, ఉపాధ్యాయ సమస్యలనుల పరిష్కారంలో తనవంతు బాధ్యత నిర్వహిస్తానని హామీ ఇచ్చారు.ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పార్వతి సత్యనారాయణ, నల్గొండ జిల్లా అధ్యక్షులు చిలుముల బాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొణిదల శంకర్, గౌరవ అధ్యక్షులు కందిమల్ల కృష్ణారెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు ఆదిమల్ల మణిరాజు,రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు గాదె లింగస్వామి,గురుకుల టీచర్స్ కన్వీనర్, అధ్యక్షులు గుంటి మల్లికార్జున్ వివిధ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు,కార్యవర్గ సభ్యులు సంఘాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు



# గంజాయి ముఠా అరెస్ట్..!

**12మంది నిందితుల నుండి 6కిలోల గంజాయి, 12 సెల్ ఫోన్లు,3బైకులు,46 వేల నగదు స్వాధీనం.!**

**వివరాలు వెల్లడించిన డి ఎస్ పి రాజశేఖర రాజు**



మిర్యాలగూడ,జూన్ 17, (ప్రజాజ్యోతి): యువతకు గంజాయి మత్తు అలవాటు చేసి, వారి ద్వారా గంజాయిని విక్రయిస్తూ వారిని మాదక ద్రవ్యాలకు బానిసలుగా చేస్తున్న ముఠా ను అదుపులోకి తీసుకున్నట్లు మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు తెలిపారు. సోమవారం సాయంత్రం డీఎస్పీకార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిందితుల వివరాలను వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ నుండి కొంతమంది వ్యక్తులు అక్రమంగా గంజాయి ని తీసుకువచ్చి దామరచర్ల, మిర్యాలగూడ మండలాలలో యువతకు గంజాయి విక్రయిస్తూ వారిద్వారా గంజాయి మరికొంత మందికి విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారని తెలిపారు. నల్గొండ ఎస్పీ ఆదేశాల మేరకు తన పర్యవేక్షణలో మిర్యాలగూడ రూరల్ సీఐ కే వీరబాబు ఆధ్వర్యంలో వాడపల్లి ఎస్సై మరియు వారి సిబ్బందితో కలిసి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి గంజాయి అమ్మే వ్యక్తులను 12 మందిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఇందులో ప్రధానంగా దాచేపల్లి మండలానికి చెందిన సాకేటి పోలినాయుడు అతని కుమారుడు తిరుపతి నారం నాయుడులు తమకు పరిచయం ఉన్న విశాఖపట్నం జిల్లా పాడేరు నుండి బాబ్జి అనే వ్యక్తి దగ్గర గంజాయి కొనుగోలు చేసి రైళ్లలో,బస్సులలో పల్నాడు జిల్లా దాచేపల్లి కి తరలించి అక్కడి నుండి తెలంగాణ సరిహద్దు ప్రాంతం అయిన దామరచర్ల, మిర్యాలగూడ మండలాల్లో మరికొందరు సభ్యులు అడవిదేవులపల్లి మండలం ముదిమాణిక్యం గ్రామానికి చెందిన కొంగ ప్రకాష్,సూర్యాపేట జిల్లా పాలక కీడు మండలం శూన్య పహాడ్ గ్రామానికి చెందిననందిపాటి నవీన్, దామచర్ల మండల కేంద్రానికి చెందినసిగపట్ల మహేష్, దామరచర్ల మండలం వాడపల్లి గ్రామానికి చెందిన కలిమెళ కిషోర్,వీరభద్ర పురానికి చెందిన తురక రమేష్,మిర్యాలగూడ పట్టణంలోని షాపు నగర్ కి చెందిన సంగోజ్ కార్తీక్,రెడ్డికాలని కి చెందిన జగతి కుమార్, ఈదులగూడాకు చెందిన జగతి కోటేష్, షాబునగర్ కు చెందిన ఎస్కేఖాజా, శాంతినగర్ కు చెందిన మూడవత్ రమేష్ లు ముఠాగా ఏర్పడి గంజాయి విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారని తెలిపారు. గంజాయిని చిన్న పొట్లాలు, సిగరెట్ పీకలు మాదిరిగా రూపొందించుకొని విక్రయిస్తూన్నారని,వారి ద్వారా మరల గంజాయి 30 గ్రాముల ప్యాకెట్లుగా తయారుచేసి మరి కొంతమంది యువతలకు విక్రయిస్తున్నారని వివరించారు. గంజాయి అమ్మడమే కాకుండా యువతను తప్పుదోవ పట్టిస్తూ వారి అనారోగ్యానికి కారణం అవుతున్న వారిని అదుపులోకి తీసుకున్నట్లు డిఎస్పి వివరించారు. సోమవారం ఉదయం తమకు నమ్మదగిన సమాచారం రాగా వాడపల్లి ఎస్సై తన సిబ్బందితో కలిసి బొత్తలపాలెం గ్రామ శివారులోని రైల్వే అండర్ పాస్ వద్ద అదే సమయంలో 12 మంది నేరస్తులు పట్టు పడడంతో వారి వద్ద నుండి మూడు మోటర్ బైక్లను, గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గంజాయి ముఠా అరెస్టులో చాకచక్యంగా వ్యవహరించిన రూరల్ సీఐ వీరబాబు, వాడపల్లి ఎస్సై ఇరుగు రవికుమార్, సిబ్బందిని డిఎస్పి ప్రత్యేకంగా అభినందించారు.



### యువత తల్లిదండ్రులకు డిఎస్పి సూచన

ప్రస్తుత సమాజంలో తమ పిల్లల నడవడికను ముందుగా తల్లిదండ్రులు గుర్తించాలని వారి నడవడిక, ప్రవర్తన, అలవాటులో మార్పులను గమనించి జాగ్రత్త వహిస్తే వారి భవిష్యత్తు కాపాడిన వారు అవుతారని డి.ఎస్.పి కే. రాజశేఖర్ రాజు తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.గంజాయి ముఠాపై ప్రత్యేక దృష్టి సారించామని, ఎవరైనా గంజాయిని అమ్మిన,కొనుగోలు చేసిన,కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



# కృష్ణ నీటిలో తెలంగాణ వాటా తేల్చాలి

**సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి**

పెన్ పహాడ్ ప్రతినిధి జూన్ 17 (ప్రజా జ్యోతి): రాష్ట్రం విడిపోయి పదేళ్లు గడచినా కృష్ణా నది వాటా లు తేల్చడం లేదని, న్యాయంగా తెలంగాణకు రావాల్సిన నీటిని అందించాలని సిపిఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ లక్షలాది విద్యార్థుల భవిష్యత్తుపై నీట్ అవకతవకలు నీలి నీడలను కమ్మాయని వాపోయారు. నీట్ ఎగ్జామ్ లో జరిగిన అవకతవకలపై మోడీ నోరు విప్పాలని అన్నారు. కేంద్రంలో ఏర్పడిన సంకీర్ణ ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా శ్రామికుల సమస్యల పరిష్కారానికి అనుకూలంగా లేకుండా ముందుకు పోతుందని, రైతులకు వ్యతిరేకంగా వ్యవహరించిన తీరును మార్చుకోవాలని సూచించారు. దేశాన్ని కార్పోరేట్ల చేతిలో పెట్టి సామాన్య ప్రజలను లూటీ చేస్తున్నారని ధ్వజమెత్తారు. మునుపటి కంటే 63 స్థానాలు తగ్గాయంటే బిజెపి ఏ విధంగా పతనమవు తుందో అర్థమవుతుందన్నారు. గత రాష్ట్ర ప్రభుత్వం కట్టిన ప్రాజెక్టులలో విద్యుత్ కొనుగోలు విషయంలో పలు ఆరోపణలను ఎదుర్కొంటుందని, వాటిపై సమగ్ర విచారణ జరపడానికి జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్ ను ప్రభుత్వం ఏర్పాటు చేస్తే దానిని కేసీఆర్ వక్రీకరించడం న్యాయవ్యవస్థను ప్రజాస్వామ్యాన్ని గౌరవించకపోవడమే అని విమర్శించారు. మెదక్‌లో మత ఘర్షణలకు తావివ్వకుండా ఇటీవల జరిగిన సంఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలాన్నారు. రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలని, రుణమాఫీ విడతల వారీగా కాకుండా ఏకకాలంలో చేయాలని విజ్ఞప్తి చే శారు. అనంతరం ఈ నెల 19, 20 తేదీల్లో పార్టీ రాజకీయ అవగాహన శిక్షణ తరగతుల నిర్వహణకు కావలసిన స్థలాన్ని పరిశీలించారు. ఈ శిక్షణ తరగతు లకు గ్రామ స్థాయి నుండి జిల్లా, రాష్ట్ర స్థాయి నాయ కులు పాల్గొంటారని కనుక పార్టీ సభ్యులు విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు ధనీయాకుల శ్రీకాంత్ వర్మ, వీరబోయిన రవి, వేల్పుల వెంకన్న, మండల కార్యదర్శి రణపంగ కృష్ణ, మండల కమిటీ సభ్యులు మడ్డి అంజిబాబు, గుంజ వెంకటేశ్వర్లు, బొమ్మిరెడ్డి గోపిరెడ్డి, నెమ్మాది ఆడివయ్య, రమేష్, పీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్

**బక్రీద్ సందర్భంగా ఈద్గా లో ముస్లింల ప్రత్యేక ప్రార్థనలు**

**స్థోమత ఉన్న ప్రతి ముస్లిం దానధర్మాల కోసం త్యాగం చేయాలి .... కోదాడ పెద్ద మసీదు ఇమామ్ మౌలానా అబ్దుల్ ఖాద్రర్ రాషాదీ**





కోదాడ టౌన్ జూన్ 17 ( ప్రజా జ్యోతి): త్యాగానికి ప్రతీక బక్రీద్ పర్వదినం అని కోదాడ పెద్ద మసీదు ఇమామ్ మౌలానా అబ్దుల్ ఖాదర్ రషాదీ అన్నారు. సోమవారం బక్రీద్ పర్వదినం సందర్భంగా పట్టణ పరిధిలోని సాలార్జంగ్ పేట ఈద్గా మైదానంలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఆయన ఆధ్యాత్మిక భావాలను ప్రబోధించారు. మత గ్రంథం ఖురాను అనుసరించి స్తోమత ఉన్న ప్రతి ముస్లిం తన సంపదలో కొంత భాగాన్ని త్యాగం చేయాలన్నారు. దైవాజ్ఞను శిరసావాహించడానికి ప్రవక్త హజ్రత్ ఇబ్రహీం సలే అల్లాహు సల్లెం కన్న కొడుకును బలి చేయడానికి సిద్ధమయ్యారని ఆ త్యాగానికి దైవం ప్రసన్నతవచ్చేంది ఆకాశము నుండి గొర్రె పొట్టేలును భూమి పైకి కుర్బానీ ఇవ్వమని పంపించారని పండుగ చరిత్రను వివరించారు. ఇస్లాం సిద్ధాంతం ప్రకారం సమైక్యతను సహోదర భావాన్ని అందరూ అనుసరించాలన్నారు ప్రార్థన నల అనంతరం ముస్లింలు పెద్ద ఎత్తున ఒకరికొకరు ఆ లింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నారు బక్రీద్ సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు పలు పార్టీల రాజకీయ నాయకులు అధికారులు ముస్లిం సోదరులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు మున్సిపల్ పాలకవర్గం ఆధ్వర్యంలో ఈద్గా వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేశారు అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టణ పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు ఈ ప్రార్థనలో స్థానిక కౌన్సిలర్ షేక్ మదర్ సాహెబ్ మత పెద్దలు మౌలానా మహమ్మద్ అహ్మద్ నద్వి , ముస్లిం మైనార్టీ నాయకులు భాజాన్, ఖాజా మైనుద్దీన్ బాగ్దాద్, బాబా, అలీ భాయ్, ముస్తఫా మజహార్ సయ్యద్ బాబా, గ్రంధాలయ చైర్మన్ రహీం తదితరులు పాల్గొన్నారు

## మండలంలో ఘనంగా బక్రీద్ వేడుకలు



నిడమానూరు ,జూన్ 17,(ప్రజాజ్యోతి): నిడమనూరు మండలంలోని ముకుందాపురం, రాజన్నగూడెం, నిడమనూరు గ్రామాలల్లో బక్రీద్ వేడుకలల్లో భాగంగా ఈద్గా దగ్గర పండగ నమాజ్ చదువుకొని ఒకరికొకరు సలాం తీసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు ఈ కార్యక్రమంలో నిడమానూరు మండల కో –ఆప్షన్ నెంబర్ షేక్ సలీం పాషా ఇమామ్ షాప్ షేక్ ఉస్మాన్ మజీద్ సదర్ షేక్ ఇబ్రహీం ఉపసధర్ షేక్ వినేష్ సభ్యులు షేక్ ఉస్మాన్, సయ్యద్ అలీ,అల్లి, మై పాషా,సలీం.సయ్యద్, సల్మాన్,అభి, నా ఫ్రీద్ తదితరులు, పాల్గొన్నారు.

## నెమ్మది. దేవమణి ఆధ్వర్యంలో ఘనంగా ఉత్తమ్ పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలు

**ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా దేవమణి ఆధ్వర్యంలో రోగులకు పండ్లు, బ్రేడ్లు పంపిణీ**

కోదాడ టౌన్ జూన్ 17 ( ప్రజా జ్యోతి): కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు నెమ్మది. దేవమణి ఆధ్వర్యంలో సోమవారం కోదాడ శాసన సభ్యురాలు శ్రీమతి ఎన్. ఉత్తమ్ పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి కోదాడ ప్రభుత్వ ఆసుపత్రి తో పాటు, పలు ప్రవేటు ఆసుపత్రుల్లో, పారిశుద్ధ్య కార్మికులకు మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, రాష్ట్ర నాయకులు ఎర్నేని. వెంకటరత్నం బాబుతో కలిసి రోగులకు పండ్లు, బ్రెడ్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా పేదలకు సేవా కార్యక్రమాలు చేస్తున్న నెమ్మది. దేవమణిని వారు అభినందించారు. పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, కోదాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని అన్నారు.





## త్యాగానికి ప్రతీక బక్రీద్

**బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

భువనగిరి,జూన్ 17.(ప్రజాజ్యోతి): భువనగిరి పట్టణం లోని నూతన ఈద్ గా లో ఈద్ ఉల్ అదహ్ బక్రీద్ పండుగ సంద ర్భంగా వేడుకల్లో పాల్గొన్న భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ అహ్మద్ ఉపాధ్యక్షులు ఇస్తియాక్ అహ్మద్ కు ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ బక్రీద్ సందర్భంగా నూతన మరియు పాత ఈద్ గా లో ఏర్పాట్లు చేసిన ఎమ్మెల్యే కుంభం తో పాటు మున్సిపల్ కమిషనర్ చైర్మన్ గార్లకు అదే విధంగా పోలీస్ బందోబస్తు కల్పించిన డీసీపీ ఏసీపీ గార్లకు,ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరు సంతోషంగా పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమం లో,మున్సిపల్ చైర్మన్ పోతం శెట్టి పోతంశెట్టి వెంకటేష్, పీసీసీ కార్యదర్శి తంగెల్లపల్లి రవి కుమార్, పట్టణ అధ్యక్షులు,కూర వెంకటేష్ అసెంబ్లీ అధ్యక్షులు అవేస్ చిస్తీ,డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎండీ మజహర్,కౌన్సిలర్ ఎండీ సలావొద్దీన్, నాయకులు అమానత్,ఎండీ మునీర్ తదితరులు పాల్గొన్నారు..



## కాంగ్రెస్ పార్టీ వికలాంగుల విభాగం ఆధ్వర్యంలో బక్రీద్ వేడుకలు

కోదాడ టౌన్ జూన్ 17 (ప్రజా జ్యోతి): సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో వికలాంగుల విభాగం రాష్ట్ర నాయకులు ఎస్. కె రఫీ ఆధ్వర్యంలో బక్రీద్ పండగ వేడుకలు కోదాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు, ఈ




కార్యక్రమంలో కోదాడ పట్టణ అధ్యక్షులు వంగవీటి రామారావు, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, బాగ్దాద్, బాజాన్, గులాం ఏస్తాని మాజీ ఎంపీటీసీ ఫయాజ్ ఆలీ, బాబా, షమీ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే పద్మావతి జన్మదిన వేడుకలు

**చిలుకూరులోని అభయాంజనేయ స్వామి దేవాలయ ఆవరణలో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు**

చిలుకూరు జూన్ 17 (ప్రజా జ్యోతి): కోదాడ ఎమ్మెల్యే ఎన్ ఉత్తం పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం ఆ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని కాలవ ఒడ్డున గల అభయాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు షేక్ సోందుమియా, అభయాంజనేయ స్వామి , కోదండ రామాలయం దేవాలయాల చైర్మన్లు కోడారు వెంకటేశ్వర్లు, గంగిరెడ్డి అచ్చిరెడ్డి, నాయకులు అలసకాని వెంకటయ్య, గంగిరెడ్డి నాగిరెడ్డి, కోడారు గురవయ్య, కొడారు వెంకటేశ్వర్లు, కొల్లు నాగయ్య, గోగుల వీరభద్రం, పిల్లుట్ల రమేష్, గుజ్జుల రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బ్యాంక్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా ఆశీర్వదించండి

**కర్నాటి వెంకట బాలసుబ్రమణ్యం**



భూదాన్ పోచంపల్లి, జూన్ 17 (ప్రజాజ్యోతి): బ్యాంక్ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని మరోసారి ఆశీర్వదించాలని అర్బన్ బ్యాంక్ ప్రస్తుత చైర్మన్ కర్నాటి వెంకట బాలసుబ్రమణ్యం ఓటర్లనుఅభ్యర్థించారు. పోచంపల్లి పురపాలక కేంద్రంలో సోమవారం నిర్వహించిన అర్బన్ బ్యాంక్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మార్కండేయ స్వామి దేవాలయంలో పూజ కార్యక్రమాలు నిర్వహించి అనంతరం వెంకటరమణ కాలనీ సాయి నగర్ కాలనీలో తన పానల్ సభ్యులతో కలిసి ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో అర్బన్ బ్యాంక్ అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేసిన నేపథ్యంలో మరోసారి అవకాశం ఇస్తే అర్బన్ బ్యాంకును పూర్తిస్థాయిలో అభివృద్ధి పరచడానికి సిద్ధంగా ఉన్నానని అన్నారు. ప్రతి ఓటర్ని కలిసి మరొకసారి అవకాశం కల్పించాలని ఆయన ప్రతి ఒక్కరిని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పానల్ సభ్యులు గుండు కావ్య మధు, చిక్క కృష్ణ ఏలే సుధాకర్ కుడికాల బలరాం, పోవనపు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి,జూన్ 17. (ప్రజాజ్యోతి): భువనగిరి పట్టణం లోని నూతన ఈద్ గా లో ఈద్ ఉల్ అదహ్ బక్రీద్ పండుగ సంద ర్భంగా,వేడుకల్లో పాల్గొన్న భువనగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి,ముస్లిం మైనారిటీ లకు బక్రీద్ పండుగ సందర్భంగా ఈద్ గా లో నమాజ్ అనంతరం ముస్లిం మైనారిటీ లను కలిసి ఆలింగనం చేసుకొని ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ త్యాగానికి ప్రతీక అయిన బక్రీద్ పండుగ సందర్భంగా అల్లాహ్ ఆదేశా నుసారం దైవ ప్రవక్త అయిన ఇబ్రహీం అలైహు వసలాం తనకు కలలో దేవుడు బలి ఇవ్వమన్నాడు తనకొడుకును దైవ దూత ఇస్మాయిల్ అలైహువసలాం ను బలి ఇవ్వడానికి తీసుకెళ్లే క్రమం లో తన మెడపై కత్తి పెట్టగానే ఇస్మాయిల్ అలైసలాం స్థానం లో అల్లాహ్ ఒక గొర్రె ను ప్రవేశ పెట్టడం జరిగిందని అన్నారు. అల్లాహ్ ఆజ్ఞ ప్రకారం అప్పటి నుండి ముస్లింలందరుఖుర్బానీ ఇస్తారని గొర్రె పోటే లును కోసి ఆ యొక్క



మాంసాన్ని,పేదలకు పంచి పెడతారని త్యాగానికి ప్రతీక బక్రీద్ అని అందరూ కూడ సుఖ శాంతులతో పండుగ జరుపుకోవాలని కోరారు.అలాగే మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ యాదాద్రి జిల్లా అధ్యక్షులు ఇంతియాజ్ మాట్లాడుతూ నూతన మరియు పాత ఈద్ గా లో ఏర్పాట్లు కల్పించిన ఎమ్మెల్యే కు మరియు మున్సిపల్ కమిషనర్,మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేష్ గార్లకు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.బక్రీద్ పండుగను అందరు సంతోషంగా జరుపు కోవాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో,ఫెరోజ్ మౌలానా,అడ్వకెట్ రహీం, ఖాజా బషీరొద్దీన్ మున్సిపల్ చైర్మన్ పోతం శెట్టి పోతంశెట్టి వెంకటేష్,పీసీసీ కార్యదర్శి తంగెల్లపల్లి రవి కుమార్,పట్టణ అధ్యక్షులు, కూర వెంకటేష్ అసెంబ్లీ అధ్యక్షులు అవేస్ చిస్తీ,డీసీసీ ప్రధాన కార్యదర్శి ఎండీ మజహర్,నాయకులు ఎండీ ఇస్తియాక్ కౌన్సిలర్ ఎండీ సలావొద్దీన్,నాయకులు అమానత్,ఎండీ మునీర్ తదితరులు పాల్గొన్నారు..



## ఘనంగా బక్రీద్ వేడుకలు

**చిలుకూరులో ఈద్గా దగ్గర ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు**

చిలుకూరు జూన్ 17 (ప్రజా జ్యోతి): మండల వ్యాప్తంగా ఆయా గ్రామాల్లో సోమవారం ముస్లిం లు బక్రీద్ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. మండల కేంద్రం చిలుకూరు, బేతవోలు, జెర్రిపోతుల గూడెం, నారాయణపురం తదితర గ్రామాల్లోని ఈద్గాల వద్ద వారు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లింలకు ప్రజా ప్రతినిధులు, తోటి స్నేహితులు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## పేకాట రాయుల అరెస్ట్

నార్కట్ పల్లి జూన్ 17( ప్రజా జ్యోతి) ఇంట్లో పేకాట ఆడుతూ ఎనిమిది మంది పేకాట రాయల్లు పట్టుబడ్డారు. ఆదివారం సాయంత్రం ఒక ఇంటిలో ఎనిమిది మంది పేకాట ఆడుతూ ఉన్నట్లు పోలీసులకు సమాచారం అందడంతో ఆ ఇంటిపై పోలీసులు దాడి చేయగా నాలుగు బైకులు, ఒక షిఫ్ట్ కారు, 9 సెల్ ఫోన్లు, రూ. 1,45,300 నగదు స్వాధీనం చేసుకుని దర్యాప్తు జరుగుతున్నట్లు స్థానిక ఎస్సై అంతిరెడ్డి మీడియాకు తెలిపారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

నార్కట్ పల్లి జూన్ 17( ప్రజా జ్యోతి) గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన సోమవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. మండల పరిధిలోని చెరువుగట్టు గ్రామ శివారులోని భాగ్యశ్రీ వెంచర్ల లోను చెట్టు కింద ఒక 45 సంవత్సరాల బిచ్చగాడు మృతి చెందాడు. గ్రామ కార్యదర్శి పిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అంతిరెడ్డి తెలిపారు.

## తుంగతుర్తిలో ఘనంగా బక్రీద్ పర్వదిన వేడుకలు

తుంగతుర్తి జూన్ 17 (ప్రజా జ్యోతి) : మండల కేంద్రంలో సోమవారం ముస్లింలు ఘనంగా బక్రీద్ పర్వదిన వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ మేరకు ఉదయం ముస్లింలందరూ ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ముస్లిం మత పెద్ద మౌలానా అబ్దుల్ ఆ హద్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనల



అనంతరం ఉపన్యాసం చేశారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ బక్రీద్ పండుగను జరుపుకుంటున్నామని అన్నారు. త్యాగనిరతికి బక్రీద్ పండుగ నిదర్శనమని అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు సోదర భావంతో నీతి నిజాయితీ తో మెలగాలని బోధించారు. ధనిక పేద తారతమ్యాలు లేకుండా రాగద్వేషాలకు అతీతంగా మైనార్టీలందరూ భక్తిశ్రద్ధలతో ఈ పండుగను జరుపుకున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ దాన గుణం సేవా గుణం అలవర్చుకోవాలన్నారు. పండుగ సందర్భంగా ముస్లింలు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య నాయకులు గుండ గాని రాములు గౌడ్ ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ అధ్యక్షులు ఉస్మాన్. మైనారిటీ నాయకులు అన్వర్. మజీద్. ఎస్కే లాలు. ఎండి జాన్. మీరా సాబ్. అల్లి సాబ్. బాబా ఫాజులొద్దీన్. రఫీక్. జానీ. ఇమామ్. నియామతుల్లా తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్ర స్థాయిలో బ్యాంక్ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తా

**తడక రమేష్**



భూదాన్ పోచంపల్లి, జూన్ 17 (ప్రజాజ్యోతి): రాష్ట్ర స్థాయిలో బ్యాంక్ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తానని ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలని చైర్మన్ అభ్యర్థి తడక రమేష్ అన్నారు. పోచంపల్లి పురపాలక కేంద్రంలో సోమవారం అర్బన్ బ్యాంక్ ఎన్నికల ప్రచారంలో భాగంగా చైర్మన్ అభ్యర్థి తడక రమేష్ తన ప్యానల్ సభ్యులతో కలిసి సాయి నగర్ ప్రగతి నగర్ కాలనీలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నన్ను మా ప్యానల్ సభ్యుల్ని ఏకతాటిపై గెలిపిస్తే రాష్ట్ర స్థాయిలో బ్యాంక్ మరింత అభివృద్ధి పరిచేందుకు శతవిధాలుగా కృషి చేసేందుకు సిద్ధంగా ఉన్నానని అన్నారు. కావున ప్రతి ఒక్క ఓటర్ తనకు తన ప్యానల్ సభ్యులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్యానెల్ సభ్యులు కొంగరి వెంకటేష్,ఏలే హరి శంకర్, కొండమడుగు ఎల్లస్వామి, విడం జయప్రకాష్, కర్నాటి భార్గవి రాపోలు వేణు, కడివేరు కవిత నాయకులు నాయకులు రాపోలు శ్రీనివాస్ తడక గౌరీ శంకర్, మంగళపల్లి రాజా రమేష్, పల్లది యాదగిరి, తాటి నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు

నాగారం జూన్ 17 ప్రజా జ్యోతి: త్యాగాలకు ప్రతీక అయిన బక్రీద్ పండుగను సోమవారం మండలంలోని ఆయా గ్రామాల్లో ముస్లీం సోదరులు భక్తి, శ్రద్దలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా శాంతినగర్, నాగారంబంగ్లా, ఫణిగిరి, ఈటూరు తదితర గ్రామాల్లోన్ని ఈద్గాల వద్ద ముస్లీం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఖురాన్ పఠించి ప్రజలందరు శాంతి, సౌభాగ్యాలతో ఉండాలని వేడుకున్నారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అలాగే సాయంత్రం వేళ ముస్లీం సోదరులు ఖుర్బానీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లీం సోదరులు మౌలాన మస్తాన్, షఫీ, యాకూబ్, నాగుల్‌మీరా, ఎస్‌కె.వలీ, పాష, జలాల్, కమాల్, అక్బర్‌పాష, జానీ, హుస్సేన్, బడేసాబ్, సయ్యద్, ఫరీద్, పాష, సైదా, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.



## భక్తి శ్రద్ధలతో ఈద్-ఉల్-ఆదా వేడుకలు

**భక్తి భావాన్ని పెంచుకొని నిరుపేదలకు ఆర్థికంగా తోడ్పాటు అందించాలి**
**మసీద్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ ఇబ్రహీం అలీ**



భూదాన్ పోచంపల్లి, జూన్ 17 (ప్రజాజ్యోతి): పట్టణ కేంద్రంలోని స్థానిక ఈద్గా వద్ద సోమవారం ముస్లింలు ఈద్-ఉల్-ఆదా ( బక్రీద్ పండుగ)ను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మదీనా మసీద్ ఇమామ్ ముఫ్తి అబ్దుల్ సమద్ బక్రీద్ పండుగ యొక్క ప్రాముఖ్యతను వినిపించారు. ప్రతి ఒక్కరూ భక్తి భావాన్ని పెంపొందించుకొని సమాజంలో నిరుపేదలకు ఆర్థికంగా తోడ్పాటు అందించాలని కోరారు. అనంతరం ఒకరినోకరు ఆలింగం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలియజేయారు. అలాగే మేకలను ఖుర్బానీ (బలి దానం ) చేశారు. ఈ కార్యక్రమంలో మసీద్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ ఇబ్రహీం అలీ, ఉపాధ్యక్షులు మహమ్మద్ అలీ



షరీఫ్, మహమ్మద్ ఆరిఫుల్లా, సయ్యద్ సాదిక్, సయ్యద్ అజ్జు,మొహమ్మద్ జహంగీర్, సయ్యద్ ఎజాస్, రసూల్, ఉమర్, సయ్యద్ అబ్బాస్, నదిమ్, అబ్దుల్ రహీం, అజీజ్, హైమద్, అన్వర్, వహీద్, ఫర్హాద్, జమీల్, జహంగీర్, జానీ, ఇక్బాల్, గాలిబ్ సాబ్, సలీం, కమల్, బాబా, అఫ్జల్, హసన్, అద్నాన్ తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్ని అంటిన ఉత్తమ్ పద్మావతి పుట్టినరోజు వేడుకలు

## మండల పార్టీ అధ్యక్షులు బూతుకూరు వెంకటరెడ్డి, ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు,



నడిగూడెం, జూన్ 17, ప్రజా జ్యోతి: నడిగూడెం మండలంలో స్థానిక ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి గారి జన్మదిన వేడుకలను మండల వ్యాప్తంగా ఆనందోత్సవాలు జరుపుకున్నారు, మండల కేంద్రంలో ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు మండల పార్టీ అధ్యక్షులు బూతుకురు వెంకట్ రెడ్డి గారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కార్యక్రమాన్ని జరిపారు, కార్యక్రమంలో అలుగుబల్లి చంద్రశేఖర్ రెడ్డి, వైస్ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు,మాజీ వైస్ ఎంపిపీ గుండు శ్రీనివాస్, పిఏసిస్ చైర్మన్లు గోసుల రాజేష్, పుట్ట రమేష్,ఎంపిటిసి గుండు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మల్లేష్, సురేందర్ రెడ్డి, కిన్నెర నాగయ్య, మొక్క బిక్షపతి, శెట్టి సతీష్ ,వీరయ్య, లింగారెడ్డి, దున్న శ్రీనివాస్ ,బాణాల నాగరాజు, ఏపూరి సుధీర్, గుజ్జ అంజి, దున్న శ్రీనివాస్, కాసాని గోపీనాథ్, పెద్ద బిక్షం గుండు విజయ రామారావు నుకపంగు వెంకటేశ్వర్లు, రెడ్డి సైదులు, సతీష్ మండల పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# కార్పొరేట్ కళాశాల అధిక ఫీజుల దోపిడిని అరికట్టాలి



నడిగూడెం, జూన్ 17, ప్రజా జ్యోతి: కార్పొరేట్ పాఠశాలలో కళాశాలలో ఫీజుల అధిక దోపిడిని అరికట్టాలని ఎమ్మెస్ ఎఫ్ జిల్లా కో కన్వీనర్ పందిటి నవీన్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో పాత్రికేయులతో మాట్లాడుతూ కార్పొరేట్ కళాశాలలో పాఠశాలలో ట్యూషన్ ఫీజుల పేరుతో అధిక వసుళ్ళకు కళాశాల, పాఠశాలల యజమాన్యాలు పాల్పడుతున్నాయని వాటిపై నిఘా ఉంచి అధిక వసూళ్లకు పాల్పడకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.

విద్య హక్కు చట్టం 2009 అమలు జాడలేదన్నారు

పుట్టగోడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేటు పాఠశాలపై పర్యవేక్షణ లేకపోవటంతో అధిక ఫీజులు వసూలు చేస్తున్నారన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు అధిక ఫీజులు చెల్లించలేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ప్రభుత్వం వెంటనే స్పందించి అధిక ఫీజుల వసూళ్లను నియంత్రించాలని కోరారు.




# ఘనంగా దైద రవీందర్ జన్మదిన వేడుకలు

రామన్నపేట జూన్ 17 ప్రజా జ్యోతి: రామన్నపేట పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు దైద రవీందర్ జన్మదిన వేడుకలు రామన్నపేట కాంగ్రెస్ మండలపార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్థానిక సుభాష్ సెంటర్లో కేక్ కట్ చేసి బాణ సంచాలు కాల్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల నాయకులు గుండాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ. దైద రవీందర్ నకేరకల్ నియోజకవర్గం లో కష్టాల్లో ఉన్న ప్రతి కాంగ్రెస్ కార్యకర్తను వెన్నంటి ఉంటూ పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని ఈ సందర్భంగా మండల పార్టీ పక్షాన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు. గుండాల రమేష్, గట్టు బాలు, పుట్టల స్వామి, శేఖర్, ఇంజమూరు శ్రీను, పిల్లి స్వామి, గోవర్ధన్, నవీన్, నాగరాజు, ప్రవీణ్, మున్నా, పిల్లి గణేష్, గట్టు సంతు, శివ, తదితరులు పాల్గొన్నారు.

# త్యాగానికి ప్రతీకగా బక్రీద్

నాంపల్లి,జూన్ ,17(ప్రజా జ్యోతి):త్యాగానికి ప్రతీకగా ఇస్లాం మతస్థులు జరుపుకునే పవిత్ర పండుగ బక్రీద్ ఈద్ అల్-అధా పర్వదినం పురస్కరించుకొని సోమవారం నాంపల్లి పట్టణంలో మండలంలోని వివిధ గ్రామాల్లో ముస్లిం సోదర- సోదరీ మణులు బక్రీద్ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ దేవుని పై విశ్వాసాన్ని కలిగి, సన్మార్గంలో జీవనాన్ని సాగించాలనే గొప్ప సందేశాన్ని బక్రీద్ పండుగ మానవాళికి ఇస్తున్నదని వారు చెప్పారు. భక్తిని ,త్యాగ గుణాన్ని ఈ పండుగ తెలియజేస్తుందని తెలిపారు. తమకు ఉన్నంతలో ఇతరులకు దానం చేయాలి అనే గొప్ప గుణాన్ని బక్రీద్ తెలియజేస్తుందని పలువురు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లిం సోదరులు, సోదరీమణులు పాల్గొన్నారు.



# ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న ఆశలను కొనసాగిస్తాం

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి పడిదల రవి కుమార్ మాదిగ



సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 17(ప్రజాజ్యోతి):ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న ఆశయాలను ముందుకు కొనసాగిస్తూ పాపన్న నాయకత్వంలో ఎమ్మార్పీఎస్ జాతి జాతి బిడ్డల కోసం అన్ని విధాలుగా బలోపేతం చేస్తామని తెలంగాణ రాష్ట్ర ఎంఆర్పీఎస్ రాష్ట్ర నాయకత్వంలో నూతనంగా నియమించబడిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సూర్యాపేట జిల్లా ఇన్చార్జిగా పడిదల రవి కుమార్ మాదిగ,మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా మరికంటి అంబేద్కర్ కు బాధ్యతలు అప్పగించినందుకు గౌరవనీయులు ఎంఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కృతజ్ఞతలు తెలియజేస్తు తెలంగాణ ఎమ్మార్పీఎస్ మేడి పాపన్న నాయకత్వంలో మాకు అవకాశం కల్పించి ఈ బాధ్యతలు అప్పగించినందుకు ఎమ్మార్పీఎస్ జాతి కోసం జాతి బిడ్డల కోసం నిత్యం శ్రమిస్తూ జాతిని అన్ని విధాలుగా ముందుకి తీసుకెళ్తూ సహాయ సహకారాలు అందిస్తామని తెలంగాణ ఎంఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న కి కృతజ్ఞతలు తెలియజేస్తు మరియు తెలంగాణ రాష్ట్ర ఎమ్మార్పీఎస్ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర,జిల్లా,నియోజకవర్గ,మండల నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.అదేవిధంగా ఈనెల 19 నిర్వహించబోయే ఎమ్మార్పీఎస్ రాష్ట్ర స్థాయి సమావేశానికి సూర్యాపేట జిల్లా నలుమూలల నుండి రాష్ట్ర,జిల్లా మండల,గ్రామస్థాయి నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలోఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కనుక జానయ్య మాదిగ,సూర్యాపేట జిల్లా గౌరవ అధ్యక్షులు దుబ్బ రమేష్ మాదిగ,జిల్లా ప్రధాన కార్యదర్శి గూడపూరి ఉపేందర్,జిల్లా కార్యదర్శి బొజ్జ పరశురాములు,ఎమ్ ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు మామిడి కృష్ణ, సూర్యాపేట నియోజకవర్గ యువసేన అధ్యక్షులు చినపంగి నాగరాజు,సూర్యాపేట రూరల్ అధ్యక్షులు చింత సైదులు, పెన్ పహాడ్ మండల అధ్యక్షులు ఒగ్గు వినోద్,ఆత్మకూరు మండల అధ్యక్షులు పొట్ట పెంజర రమేష్,చివేంల మండల అధ్యక్షులు ఏర్పుల నాగరాజు,ఎమ్మార్పీఎస్ నాయకులు పడిదల వెంకన్న ,ఒగ్గు రాజు,ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బక్రీద్ పర్వదిన వేడుకలు



రామన్నపేట,జూన్ 17 ప్రజా జ్యోతి: రావణపేట మండలంలో వ్యాప్తంగా సోమవారం బక్రీద్ పర్వదిన వేడుకలు ముస్లిం మైనారిటీ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఉదయం ఊరేగింపుగా మసీదులు, ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ బక్రీద్ పండుగను జరుపుకుంటున్నారన్నారు. త్యాగ నిరతికి బక్రీద్ పండుగ నిదర్శనమని అన్నారు. ధనిక, పేద అన్న తారతమ్యం లేకుండా రాగద్వేషాలకు అతీతంగా మైనారిటీలందరూ భక్తిశ్రద్ధలతో ఈ పండుగను జరుపుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ దాన గుణం, సేవాగుణం అలవర్చుకోవాలని చెప్పారు. పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకుంటూ, బంధుమిత్రులతో సంతోషంగా గడిపారు. బక్రీద్ విశిష్టతలో భాగమైన ఖుర్బానీని చుట్టుపక్కల వారికి దానంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఈద్గా ఛైర్మన్ వాహెద్, మజీద్, ఎండి అక్రం, ఎండి జమీరొద్దీన్, ఫర్వేజ్, మీర్జా షఫీబేగ్, షఫీ, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యులకు అండగా ఉంటామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు

## సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం రామన్నపేట మండలం అధ్యక్షుడు ఉయ్యాల కృష్ణమూర్తి గౌడ్



రామన్నపేట జూన్ 17 ప్రజా జ్యోతి: రామన్నపేట మండల కేంద్రంలోని సుశ్రిత గ్రామీణ వైద్యుల మండల అధ్యక్షుడు ఉయ్యాల కృష్ణమూర్తి గౌడ్ మాట్లాడుతూ గ్రామీణ వైద్యుల క్లినిక్ లపై నేషనల్ మెడికల్ కౌన్సిల్ స్టేట్ మెడికల్ కౌన్సిల్ పేరుతో తనిఖీలు దాడులు చేస్తున్న విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరకు పిఎంపి,ఆర్ఎంపి సంక్షేమ సంఘం సుశృత గ్రామీణ వైద్యుల సంఘ రాష్ట్ర నాయకులు నేతి రాజేశ్వరరావు,పొనుగోటి రాష్ట్ర అధ్యక్షులు హనుమంతరావు మరియు నల్గొండ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రాజు వ్యవస్థాపక అధ్యక్షులు డి.ఎస్.ఎన్ చారి, యాదాద్రి జిల్లా అధ్యక్షులు చెన్న కిష్టయ్య, ప్రధాన కార్యదర్శి కందికట్ల లక్ష్మయ్య గౌడ్, శంకర్ జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ వివిధ జిల్లాల గ్రామీణ వైద్యుల సంఘం నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి గ్రామీణ వైద్యుల సమస్యలపై వినతి పత్రం అందజేశారు, వారు వినతి పత్రం చదివిన వెంటనే గ్రామీణ వైద్యులపై తనిఖీలు దాడులు వెంటనే ఆపాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.హామీకు మా ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చిన ఈ శుభ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రులు దామోదర్ రాజనర్సింహకి,కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి, ఉత్తమ్ కుమార్ రెడ్డికి,నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంకి,రామన్నపేట మండల సుశృత గ్రామీణ వైద్యుల సంఘం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



## త్యాగానికి ప్రతీక బక్రీద్

**సోదరభావం,ఐక్యతతో ఆదర్శంగా నిలవాలి ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి జూన్ 17 (ప్రజాజ్యోతి): త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ అని,అల్లా దయతో తెలంగాణ సుభిక్షంగా ఉండాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణారెడ్డి అన్నారు.బక్రీద్ పండుగను పురస్కరించుకొని సూర్యాపేటలోని ఈద్గా లో వారు పాల్గొని ముస్లింలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.త్యాగం,సహనం ఈ పండుగ ఇచ్చే మంచి సందేశాలు అన్నారు.దైవప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ బక్రీద్ నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు.భక్తిభావం,విశ్వాసం,కరుణ,ఐక్యతకు సంకేతమైన ఈ పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలన్నారు.ఈ పండుగ సోదరాభావం,ఐక్యతకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. అల్లా ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడు ఉండాలని ఆకాక్షించారు.

## పిలుట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



కోదాడ టౌన్ జూన్ 17 ( ప్రజా జ్యోతి): కోదాడ శాసనసభ్యులు ఉత్తం పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకుడు పిల్లుట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కోదాడ ప్రాంతం గడిచిన ఆరు నెలలలోనే అభివృద్ధి పథంలో దూసుకు వెళ్తుందన్నారు. కోట్ల రూపాయల నిధులతో పట్టణాన్ని శరవేగంగా అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సమక్షంలో పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు షేక్ బాగ్దాద్ ,గంధం జానీ, పాలడుగు సంజీవ్, యరసాని కృష్ణ, రఫీ ,రామరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితులను కలిసిన ఎమ్మెల్యే మందుల సామేలు

తిరుమలగిరి జూన్ 17 (ప్రజా జ్యోతి): తుంగతుర్తి శాసనసభ్యులు ఉద్యమకారుడు మందుల సామేలు ఈరోజు పరిగి నియోజకవర్గం శాసన సభ్యులు రామ్మోహన్ రెడ్డి ని వారి పాత మిత్రులను కలిశారు ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుమలగిరి మండల పార్టీ అధ్యక్షుడు ఎల్సోజ్ నరేష్,సుంకరి జనార్ధన్, చాగంటి రాములు, బత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



# తెలుగుదేశం పార్టీ వీరాభిమాని విజయలక్ష్మికి ఘన సన్మానం

కోదాడ టౌన్ జూన్ 17 ( ప్రజా జ్యోతి): తెలుగుదేశం పార్టీ వీరాభిమాని పెదనాటి. విజయలక్ష్మి, నరసింహారావు దంపతులను తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం కోదాడ పట్టణంలోని వారి నివాసంలో ఘనంగా సన్మానించారు.కాగా ఈ సన్మాన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన తెదేపా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని. సైదేశ్వర రావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీపై ఉన్న అభిమానంతో విజయలక్ష్మి 2019 ఎన్నికల్లో చంద్రబాబు సీఎం అవుతారని అంటే జగన్ సీఎం అవుతారని వారి బంధువు అన్నారు.ఇద్దరి మధ్య వాదన జరగడంతో కొన్నాళ్లకు జగన్ సీఎం అయ్యారు.దీంతో మనస్థాపానికి గురైన విజయలక్ష్మి తల్లిగారి ఊరు కూసుమంచి మండలం కేశవాపురం గ్రామం కు ఐదు సంవత్సరాల పాటు వారి పుట్టినిల్లుకు వెళ్లకుండా ఉంది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ప్రజలు వైకాపా రాక్షస పాలనకు విసుకుచెంది న ఆంధ్ర రాష్ట ప్రజలు విముక్తి కలిగించి చంద్రబాబును గెలిపించడంతో



విజయలక్ష్మి తన పుట్టింటినిల్లు కేశవాపురం గ్రామానికి వెళ్లగా గ్రామస్తులందరూ కలసి ఘన స్వాగతం పలికి . కాగా పార్టీపై ఆమెకి ఉన్న వీరాభిమానానికి అభినందిస్తూ ఘనంగా సన్మానించారు. ఈ రోజు తెలుగుదేశంపార్టీ కోదాడ ఫట్టణ మాజీ అధ్యక్షులు ఉప్పుగండ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కోదాడలో 18వ వార్డులో గణేష్ నగర్ లో నివాసముఉంటున్న పెదనాటి విజయలక్ష్మి నర్సింహారావు ఇంటిదగ్గర ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రేటరీ ముత్తినేని సైదేశ్వర్ రావు.కమ్మసంఘం అధ్యక్షులు పెదనాటి. వెంకటేశ్వరరావు, పిఏసిఎస్ మాజీ చైర్మన్ కనగాల నరసింహారావు, ఉపగండ్లసరోజ, శ్రీనివాసరావు, సజ్జ. మోహన్ రావు, ,మస్తాను సార్,ప్రభాకర్ సార్. సూరిబాబు, చావా. హరినాథ్ . కనగాల వెంకట నరసమ్మ. మాదాలరాంబాబు . నర్రా రమేష్. తాళ్లూరు జ్యోతి .చంటిమేస్త్రి .షేక్ బాబాషర్ఫుద్దీన్ . కొత్త అనురాధ .బండారుపల్లి బాబురావు .ముత్తవరపు కోటేశ్వరరావు. వక్కంతుల. ధనలక్ష్మి సరస్వతమ్మ.మేడ కోటేశ్వరరావు. పెద్దనాటి సత్యనారాయణ.గాయం ఉపేందర్ రెడ్డి మన్నె శ్రీరామ్ .చింతల విశ్వనాథం.బోస్. బెక్కంసీతరాములు. కోటివీరయ్య. పొందూరి కార్తీక్. తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ మండల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



కోదాడ టౌన్ జూన్ 17 ( ప్రజా జ్యోతి): కోదాడ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నల్లమాద పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. కోదాడ ప్రభుత్వ వైద్యశాలలో గర్భిణీలు బాలింతలు రోగులకు బ్రెడ్ పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్న ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మందలపు కృష్ణకుమారి శేషు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు తుమాటి వరప్రసాద్ రెడ్డి, ఉపాధ్యక్షులు ఇర్ల సీతారాం రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రేవూరి వెంకటాచారి, తోగార్రాయి వేనుగోపాల స్వామి ఆలయ చైర్మన్అమరనాయుని వెంకటేశ్వరరావు, కాపుగల్లు మాజీ సర్పంచ్ తొండపు సతీష్ , కాపుగల్లు పిఏసిఎస్ ఛైర్మన్నంబూరి సూర్యం, విజయభాస్కర్, వేనేపల్లి నరసింహారావు తదితరులు ఉన్నారు

## బులియన్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



కోదాడ టౌన్ జూన్ 17 ( ప్రజా జ్యోతి): కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలను కోదాడ బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు సుందరి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యుల సమక్షంలో కేక్ కట్ చేసి ఎమ్మెల్యే పై తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ ఉప్పల శ్రీనివాస్ కోట మధు బుడిగం నరేష్ బుడిగం రాజేషు నల్లమాద సాయి బరపటి వెంకటేశ్వర్లు అంబడెక్కర వెంకట్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ బాలిరెడ్డి, తూమాటి నాగిరెడ్డి నరేష్ షరీఫ్ రాజేష్, సైదులు యువకిశోర్ నాగులు మీరా తదితరులు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

కొండమల్లేపల్లి జూన్ 17 ప్రజా జ్యోతి : కొండమల్లేపల్లి మండల పరిధిలోని కొండమల్లేపల్లి పట్టణంలోని ముస్లీం సోదరులు సోమవారం భక్తి శ్రద్ధలతో బక్రీద్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ప్రవక్త హజ్రత్ ఇబ్రహీం ఆయన కుమారుడు ఇస్మాయిల్ చేసిన త్యాగాన్ని స్మరించుకుంటూ



ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు అనంతరం మజీద్ ను చేరుకొని అక్కడి నుంచి తక్బీర్ చేసుకుంటూ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర కళాశాల దగ్గర ఉన్న ఇద్గాను చేరుకున్నారు మౌలానా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు అనంతరం ఎండి నజీర్ మౌలానా ఖాస్మి మాట్లాడుతూ ఇబ్రహీం ప్రవక్త స్ఫూర్తితో దైవ మార్గంలో ప్రాణాన్ని సైతం త్యాగం చేసుకుంటూ ముస్లిం సోదరులు బక్రీద్ రోజు నమాజ్ పూర్తయిన తర్వాత ఖుర్బానీ ఇస్తారు ప్రపంచవ్యాప్తంగా లక్షలాదిమంది హజ్ యాత్రికులు బక్రీద్ రోజు మక్కాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు ఇస్లాం సాంప్రదాయ ప్రకారం బక్రీద్ పండుగను పవిత్ర దినంగా భావిస్తారు ప్రతి ముస్లిం తన జీవిత కాలంలో ఒక్కసారైనా హజ్ యాత్ర చేయాలని ఇస్లాం సూత్రాలు త్యాగనిరతి తోపాటు మనోవాంఛ, స్వార్థం, అసూయ, రాగద్వేషాలను కూడా విడిచిపెట్టి మానవత్వం అనేది బక్రీద్ పండుగ తెలుతుందన్నారు అనంతరం ప్రత్యేక నమాజ్ నిర్వహించి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ ఈద్ ముబారక్ లు చెప్పుకున్నారు వందల సంఖ్యలో ముస్లీం సోదరులు ఈద్గాకు తరలి వచ్చి ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు ఎండి నజీర్ మౌలానా ఖాస్మి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్ఐ రామ్మూర్తి ఆధ్వర్యంలో పోలీస్ పటిష్ట బందోబస్తును నిర్వహించారు ఈ కార్యక్రమంలో వివిధ మస్జీద్ ల ఇమామ్ లు, మస్జిద్ కమిటీ సభ్యులు, ఈద్గా కమిటీ సభ్యులు, పట్టణ ముస్లింలతో పాటు పరిసర ప్రాంత గ్రామాల ముస్లిం సోదరులు ఈద్గా ప్రార్థనలో పాల్గొన్నారు.



# డాక్టర్ అకాడమీని ప్రారంభించిన దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్

కొండమల్లేపల్లి జూన్ 17 ప్రజా జ్యోతి: కొండమల్లేపల్లి మండల కేంద్రంలో నల్గొండ రోడ్ లో నూతనంగా నిర్మించిన డాక్టర్ అకాడమీ కళాశాలను సోమవారం దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ నూతన ప్రారంభోత్సవం చేశారు.




ఈ సందర్భంగా దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి కళాశాలలో బోధించే లెక్చరర్ కళాశాల యజమాన్యాన్నికి పేరు ప్రతిష్టలు తెచ్చే విధంగా బోధన విధానంలో ముందుకు సాగాలని కళాశాల యాజమాన్యానికి సూచించారు ప్రతి విద్యార్థి పట్ల శ్రద్ధ వహించి విద్యతో పాటు విజ్ఞానం పెంపొందించే విధంగా బోధన పరిజ్ఞానం కలిగిన అధ్యాపకులను నియమించుకోవాలని యాజమాన్యానికి సూచించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, ఎంపీపీ నల్లగాసు జాన్ యాదవ్, పిఏసిఎస్ చైర్మన్లు డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి, జాలే నరసింహ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరి వేమన్ రెడ్డి, వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు,బిక్కు నాయక్, ముక్కమల్ల వెంకటయ్య గౌడ్, సిరందాసు కృష్ణయ్య, మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ యాదవ్, మాజీ సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, కొర్ర రామ్ సింగ్ నాయక్, నల్లగాసు విజయ్ యాదవ్,యాదయ్య యాదవ్,చింతలపల్లి విజయలక్ష్మి, నరేంద్ర శర్మ, సురేంద్ర శర్మ, అమరేంద్ర శర్మ, డైరెక్టర్ సుమలత,అకడమీ యాజమాన్యం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







## రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రావాలనీ పూజలు

సంస్థాన్ నారాయణపురం, జూన్ 17, (ప్రజాజ్యోతి) : మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి రావాలని రాచకొండ లోని శివాలయం వద్ద సంస్థాన్ నారాయణపురం ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి పూజలు చేశారు. ఏకాదశిని పురస్కరించుకొని సోమవారం రాచకొండలో వెలసిన స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి ఆలయం లోని భారీ శివలింగం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే వర్షాలు బాగా కురియాలని పంటలు కూడా పండాలని కోరారు. అనంతరం పూజారి శరత్ పంతులు ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి నీ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గుత్తా ప్రతీక్



రెడ్డి, ఉప్పల లింగస్వామి, ఉప్పల నాగరాజు, ఉప్పల వెంకటేష్, విజయలక్ష్మి, కవిత, అంబికా, సుమలత, పద్మ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ఎమ్మెల్యే పద్మావతి జన్మదిన వేడుకలు

మోతె జూన్ 17( ప్రజాజ్యోతి ): సోమవారం మోతె మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సామ వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా ఘనంగా నిర్వహించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పేదలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంకటరెడ్డి మాట్లాడుతూ.... కోదాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుడు వారికి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బొక్క ఉపేందర్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు వెలుగు వీరన్న,మాజీ సర్పంచ్ గురజాల వెంకన్న, సామ వెంకట్ రెడ్డి,బొక్క వీరారెడ్డి, బొడ్డు సాలయ్య, అయితబోయిన వెంకన్న, కారింగుల కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.



## న్యాయం చేయండి అంటూ పోలీస్ స్టేషన్ ముందు బంధువుల నిరసన



మోతె జూన్ 17( ప్రజా జ్యోతి ): పోలీసులు తమకు న్యాయం చేయడం లేదంటూ ఆరోపిస్తూ స్టేషన్ ముందు ధర్నాకు దిగిన ఘటన సూర్యాపేట జిల్లా మోతె మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి నిన్న రాత్రి తుమ్మలపల్లి గ్రామానికి చెందిన మంద ఉపేందర్ (32) మామిళ్లగూడెం నుండి తన స్వగ్రామమైన తుమ్మలపల్లి కి ద్విచక్రవాహనంపై ఇంటికి వెళ్తున్న సమయంలో ఓ ఇసుక ట్రాక్టర్ బలంగా ఢీకొట్టింది..ఈ ప్రమాదంలో మంద ఉపేదర్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఇసుక ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం జరిందంటూ మృతుని బంధువులు పోలీస్ స్టేషన్ ముందు ధర్నా చేపట్టారు. పోలీసులు నుంచి ఎలాంటి హామీ రాకపోవడంతో ఖమ్మం-సూర్యాపేట జాతీయ రహదారిపై బైఠాయించారు. హైవే పై కంప చెట్లు వేసి నిరసన తెలిపారు. దీంతో రెండు గంటల పైన ట్రాఫిక్కి అంతరాయం ఏర్పడింది. ట్రాక్టర్ కు లైట్లు లేకుండా, మద్యం సేవించి డ్రైవర్ నడుపుతున్నట్లు బంధువులు ఆరోపిస్తున్నారు. ఉపేందర్ మృతితో భార్య, ఇద్దరు చిన్నారులు అనాథలు అయ్యారని కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు. న్యాయం జరిగేంత వరకు ఆందోళన విరమించమని బంధువులు పేర్కొన్నారు.

## అల్లా ఆశీస్సులు అందరిపై ఉండాలి

### మండల కో ఆప్షన్ మెంబర్ షేక్ రఫీ



పెన్ పహాడ్, జూన్ 17(ప్రజా జ్యోతి): త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ అని, అల్లా దయతో తెలంగాణ సుభిక్షంగా ఉండాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నట్లు మండల కో ఆప్షన్ మెంబర్ షేక్ రఫీ అన్నారు. బక్రీద్ పండుగను పురస్కరించుకొని పెన్ పహాడ్ ఈద్గా లో వారు పాల్గొని తోటి ముస్లింలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. త్యాగం, సహనం ఈ పండుగ ఇచ్చే మంచి సందేశాలు అన్నారు. దైవప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ బక్రీద్ నిర్వహించుకుంటున్నట్లు తెలిపారు. భక్తిభావం, విశ్వాసం, కరుణ, ఐక్యతకు సంకేతమైన ఈ పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకోవాలన్నారు. ఈ పండుగ సోదరాభావం, ఐక్యతకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. అల్లా ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడు ఉండాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ అమీర్ సాబ్ సయ్యద్, అలీ సాహెబ్, భాష, సయ్యద్, నసీర్, నజీర్, గులాం, మసుద, మహ్మద్ జాన్, రహిమాన్, చాంద్, మదర్, లత్తు, అజ్జు, లాల్, మీరా, జమాల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పద్మావతి ఘనంగా జన్మదిన వేడుకలు



అనంతగిరి జూన్17( ప్రజా జ్యోతి): ఎమ్మెల్యే పద్మావతి జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి కేకు కట్ చేసి కార్యకర్తలతో ఆనందోత్సవాలు జరుపుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..కోదాడ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ప్రజా నాయకురాలు అనుక్షణం ప్రజలకు అందుబాటులో ఉండే మహోన్నతమైన నాయకురాలని కొనియాడారు. ప్రజల అభివృద్ధి ధ్యేయంగా ప్రజా సంక్షేమని నమ్మిన గొప్ప నాయకురాలు పద్మావతి అన్నారు. మండల కార్యకర్తల తరఫున ఆమెకు ప్రత్యేకమైన జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇంకా ఉన్నతమైన శిఖరానికి ఎదగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు కొండపల్లి వాసు,ఎంపీపీ చుండూరి వెంకటేశ్వర్లు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు నాయక్,గుర్రం వెంకటరెడ్డి,అనంతగిరి మాజీ సర్పంచ్ వెన్నెపల్లి వెంకటేశ్వర్లు,అనంతగిరి మాజీ ఎంపీటీసీ ఈదుల కృష్ణయ్య,మండల ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ కోటేశ్వరరావు,అమీనాబాద్ మాజీ సర్పంచి ముత్తినేని కోటేశ్వరరావు,మొగలైకోట గ్రామశాఖ కిరణ్ రెడ్డి,మాజీ ఉప సర్పంచి వీరబాబు, ఖానాపురం మాజీ సర్పంచి గాదె వెంకన్న, వాయిల సింగారం గ్రామ శాఖ కంటూ వేణు తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌కు దీటుగా నల్గొండ అభివృద్ధి

**నల్గొండ పట్టణాన్ని అన్ని రకాలుగా తీర్చిదిద్దడంతో పాటు, ఉదయ సముద్రాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం**

**రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



నల్లగొండ జూన్ 17(ప్రజాజ్యోతి): నల్గొండ పట్టణాన్ని అన్ని రకాలుగా తీర్చిదిద్దడంతో పాటు, ఉదయ సముద్రాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. సోమవారం అయన బక్రీద్ సందర్భంగా మునుగోడు రోడ్డు లో ఉన్న ఈద్గాలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల లో పాల్గొన్నారు. అనంతరం పానగ ఫ్లై ఓవర్ సర్వీస్ రహదారిలో 5 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన భూగర్భ డ్రైనేజీ పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి అధికారులు, కాంట్రాక్టర్ కు పలు సూచనలు చేశారు. మ్యాన్ హోల్స్ వద్ద క్యూరింగ్ బాగా చేయాలి. పట్టణానికి డ్రైనేజీ సమస్య లేకుండా, శాశ్వత పరిష్కారం ఉండేలా పనులు చేయాలి. గత ప్రభుత్వంలో డ్రైనేజీ లైన్ తీయకుండా హడావుడిగా పనులు పూర్తి చేశారు. ఈ డ్రైనేజీ పనులు చేయకపోవడం వల్ల పానగల్ ఫ్లైఓవర్ వద్ద ఇబ్బందులు తలెత్తాయి. దీంతో 5.5కోట్లు మంజూరు చేయించి భూగర్భ డ్రైనేజీ పనులను పూర్తి చేయిస్తున్నాం. పట్టణంలో ఎంత వర్షం వచ్చినా చుక్క నీరు నిలవకుండా చేస్తున్నాం. జాతీయ రహదారిని పట్టణంలో నుండి తీసుకెళ్లడం ద్వారా రామాలయం, చర్చి, ఆంజనేయస్వామి గుడి, కబరస్తాన్, దేవరకొండ రోడ్ లోని షాపులు వంటివి కోల్పోతున్నారు. పట్టణం నుండి జాతీయ రహదారి వెళ్లకుండా నల్గొండ పట్టణం అవతలి నుండి 700 కోట్ల వ్యయంతో రింగ్ రోడ్డు నిర్మాణం చేపడుతున్నాం. పట్టణంలోకి హెవీ వాహనాలు ఏవి రాకుండా ఔటర్ రింగ్ రోడ్డు పైనుంచి వెళ్లేలా పనులు ప్రారంభించబోతున్నాం. దీంట్లో భాగంగానే పానగల్లు వద్ద ఛాయా సోమేశ్వరాలయం సమీపంలో ఇందిరా గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి ఇందిరాగాంధీ చౌరస్తాను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతాం. ఉదయ సముద్రాన్ని టూరిజం స్పాటుగా అభివృద్ధి చేస్తాం. సందనపల్లి వద్ద ఉన్న డంపింగ్ యార్డ్ లో ట్రీట్మెంట్ ప్లాంటు ఏర్పాటు చేయబోతున్నాం. దేవరకొండ రోడ్ లో ఉన్న సెయింట్ ఆల్ఫన్సెస్ హై స్కూల్ వద్ద ఎస్కలేటర్ తో కూడిన రోడ్ ఓవర్ బ్రిడ్జిని ఏర్పాటు చేస్తున్నాం. దీని ద్వారా సుమారు విద్యార్థిని, విద్యార్థులకు రోడ్డుపై ప్రమాదాలు జరగకుండా నివారిస్తున్నాం దేవరకొండ రోడ్డులో ఉన్న వైయస్సార్ సర్కిల్ ని అభివృద్ధి చేస్తున్నాం నల్గొండ అవుటర్ రింగ్ రోడ్డు కింద భూములు, ఇండ్ల స్థలాలు కోల్పోయే వారికి మార్కెట్ రేట్ ప్రకారం పరిహారం అందించడమే కాకుండా, ప్రత్యామ్నాయంగా ఇళ్ల స్థలాల ను కేటాయిస్తాం.... పట్టణంలో ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన సిగ్నల్ వ్యవస్థ ఏర్పాటు చేయడంతోపాటు ప్రమాదాలకు కారణమయ్యే చెట్లను తొలగిస్తున్నాం అని తెలిపారు. మంత్రితోపాటు, పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, కౌన్సిలర్లు, అధికారులు తదితరులు ఉన్నారు.





# ఎమ్మెల్యే జన్మదినం సందర్భంగా బాప్టిస్ట్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు

**కోఆప్షన్ సభ్యురాలు జానకి, యేసయ్యా ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి జన్మదిన వేడుకలు**






కోదాడ టౌన్ జూన్ 17 ( ప్రజా జ్యోతి): కోదాడ శాసన సభ్యురాలు శ్రీమతి యాన్. ఉత్తమ్, పద్మావతి రెడ్డి జన్మదినం సందర్భంగా కోదాడ పట్టణంలోని స్థానిక నయా నగర్ లో గల బాప్టిస్ట్ చర్చిలో పాస్టర్లు,క్రైస్తవ సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.అనంతరం ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న పీసీసీ డెలిగేట్ చింతకుంట్ల. లక్ష్మీనారాయణ రెడ్డి తో కలిసి కేక్ కట్ చేసి ఎమ్మెల్యేకు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు గుండె పంగు.రమేష్, పంది. తిరుపయ్య, యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పాస్టర్ ఏసయ్య, కోదాడ నియోజకవర్గం పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షులుహౌజి ఆర్ అబ్రహం, పాస్టర్ కే. సురేష్, కుడుముల. రాంబాబు,తమలపాకుల. సైదులుహౌక్రైస్తవ స్త్రీలుహౌతదితరులు పాల్గొన్నారు.